క్లుప్తంగా

డీఈవోకు సన్మానం

సిరిసిల్ల: జిల్లా నూతన విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బి.జగన్మోహన్ రెడ్డిని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడు, రిటైర్డ్ ఎంఈవో చెన్న మాధవుని రామరాజు శుక్రవారం డీఈవో కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు సిలివేరి సంపత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, ద్యావనపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడులా ?



మాట్లాడుతున్న మాట్ల మధు

తంగళ్లపల్లి: ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులపై దాడులకు దిగుతారా? అని కాంగ్రెస్ పార్టీ నాయకులను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. చిల్లర మాటలు మానుకోవాలని రాజకీయాల్లో హుందాగా మెలగాలని హితవు పలికారు. నాయకులు రాజు, బాలయ్య, అమర్‌రావు, నవీన్ రెడ్డి, ఎల్లయ్య, తిరుపతి, జీవన్, భరత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమ అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆరోపించారు. మండలంలోని పొత్తూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాకుండా నియంత కొనసాగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్నం శ్రీనివాస్, రాగటి రమేశ్, పొత్తూరు గ్రామశాఖ అధ్యక్షుడు కుదురు శేఖర్, గుంటి మధు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



చందుర్తి : ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ రాష్ట్ర మాల మహానాడు నాయకులు చేపట్టిన పాదయాత్రలో వెయ్యి కిలోమీటర్లు పాదయాత్ర చేసిన మండలంలోని మూడపల్లికి చెందిన నీరటి శ్రీనివాస్‌ను మండల మాల మహానాడు నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మాల మహానాడు యూత్ అధ్యక్షుడు బత్తుల వంశీ, ప్రధాన కార్యదర్శి బత్తుల ఉదయ్‌కుమార్, కోశాధికారి శ్రావణ్, నాయకులు గొట్టె ప్రభాకర్, బత్తుల కమలాకర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోడెల అక్రమాలపై దర్యాప్తు చేపట్టాలి

వేములవాడఅర్బన్: రాజన్న కోడెల అక్రమాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని ఆలయ ఏఈవో శ్రావణ్‌కుమార్‌కు శుక్రవారం సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ మాట్లాడారు. నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తున్న కనీస సాకర్యాలు లేవన్నారు. రాజన్న ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండి, దుర్వాసన వెదజల్లుతోందన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, నాయకులు ఉన్నారు.

నివేదిక అందించాం

సాక్షి స్పందన

రుద్రంగి: రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరగా గురువారం 'సాక్షి'లో నూతన భవన నిర్మాణమెప్పుడో? అనే శీర్షికన కథనం ప్రచురితం కాగా జిల్లా ఇంటర్మీడియట్ డీఐఈవో వై శ్రీనివాస్ స్పందించారు. కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.3కోట్ల 35 లక్షలు బడ్జెట్ ప్రభుత్వం కేటాయించినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు నివేదిక పంపారు. ఇంటర్మీడియట్ విద్యా సంచాలకులు, ఉన్నత విద్యా ముఖ్య కార్యదర్శి కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు పరిపాలన అనుమతుల గురించి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



ఎల్లారెడ్డిపేట: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా సయ్యద్ సారీయా అంజుమ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ ఇన్‌చార్జి వైద్యాధికారిణిగా పనిచేసిన స్రవంతి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో నూతనంగా అంజుమ్ మెడికల్ అధికారిగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సారీయా అంజుమ్‌ను సిబ్బంది, అధికారులు అభినందించారు.

నియామకం



జింక శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా సంకెపల్లికి చెందిన జింక శ్రీనివాస్‌ను నియమించారు. నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆదాయం తగ్గి.. ఉపాధి కరువై

- నేడు ఆటోల బంద్
- మూడు చక్రాల బండికి తగ్గిన ఆదాయం
- ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు



గంభీరావుపేట: ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటోవాలాలు ఆందోళన బాట పట్టారు. శనివారం ఆటోల బంద్ నిర్వహించ తలపెట్టారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పథకం అమలుకావడంతో ఆటోలో మహిళలు ప్రయాణించడం తగ్గింది. దీంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే మహిళలు ఆటోల్లో కొంతదూరం ప్రయాణించి మిగతా ప్రయాణాన్ని ఆర్టీసీ బస్సుల్లోనే కొనసాగిస్తున్నారు.

డిమాండ్లు ఇవే..

- ఆటోవాలల సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఏడాదికి రూ.15వేల ఆర్థికసాయం అందించాలి.
- పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటోమీటర్ చార్జీలు పెంచి, కొత్త ఆటోలకు పర్మిట్లు ఇవ్వాలి.

మండలంలో 300 ఆటోలు

గంభీరావుపేట మండలవ్యాప్తంగా సుమారు 300 ఆటోలు ఉన్నాయి. ఆటో జీవనమే ప్రధానాధారంగా కుటుంబాలు పోషించుకుంటున్నారు. వచ్చే ఆదాయంతో ఆటో ఫైనాన్స్‌లు చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఆటో ట్రిప్పులు తగ్గిపోవడంతో ఆదాయం తగ్గి అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటోడ్రైవర్ల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

విజయవంతం చేయాలి



ఆటోల బంద్‌కు ప్రతిఒక్కరూ సహకరించాలి. ప్రభుత్వం ఆటోవాలాలను ఆదుకొని సమస్యలు పరిష్కరించాలి. ఏళ్ల తరబడి ఆటో నడుపడమే జీవనాధారంగా జీవిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పొద్దంతా ఉన్నా ఆటో ఎక్కేవారు లేరు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది.

– ఇబాదుల్లాఖాన్, ఆటో యూనియన్ సంఘం అధ్యక్షుడు, గంభీరావుపేట

క్రీడలతో మానసికోల్లాసం

- ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



జిల్లా కబడ్డీ అసోసియేషన్ నాయకులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, క్రీడాకారులు

వేములవాడ : క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఎస్సార్ గ్రాండ్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ..క్రీడాకారులకు ఎల్లవేళలా ఉంటామన్నారు. పట్టణ పరిధిలో క్రీడాకారుల కోసం త్వరలోనే ఇండోర్ స్టేడియంతో పాటు మరో క్రీడామైదానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర పరిశీలకుడు మల్లేశంగౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకుడు చిట్నేని సంపత్‌రావు, ఎన్నికల అధికారి ఎస్.లక్ష్మీనారాయణ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సింగారపు తిరుపతి, ఉపాధ్యక్షుడు బొడ్డు రాములు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముస్కు మల్లారెడ్డి, జాయింట్‌సెక్రెటరీ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మంగళ్లపల్లిలో ఆరె క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జిల్లాను సుమారు 1,000 కోట్లతో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్‌చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్‌రెడ్డి, బాశెట్టి నాగరాజు, భూషణం, నాయకులు బాదినేని బాలరాజు, సురేశ్, ఉప్పుల మల్లేశం, శేఖర్, రాజిరెడ్డి, ఆరె క్షత్రియ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు 'ఇందిర మహిళ శక్తి'

చందుర్తి: జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఇందిర మహిళ శక్తి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మూడపల్లిలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా అందజేస్తున్న సూక్ష్మ రుణాల మంజూరుతో పాల డెయిరీని దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 125 రకాల దుకాణాలు, పాడి పరిశ్రమను, కోళ్ల పెంపకాలకు లాంటి వాటికి సూక్ష్మరుణాలను స్వశక్తి సంఘాలకు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 9,981 మహిళా సంఘాల్లో 1,34,997 మంది సభ్యులు ఉన్నారని వీరందరికీ దశల వారిగా రుణాలను అందజేస్తామన్నారు. రూ.వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం సుధారాణి, అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాస్, ఏపీఎం రజిత,, గ్రామైక్య సంఘం సభ్యులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, సింగిల్ విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్ నాయకులు గొట్టె ప్రభాకర్, చిలుక అంజిబాబు, నేతికుంట జలపతి, దారం చంద్రం, పులి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి'



గంభీరావుపేట: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: ప్రజా సంక్షేమం కృషిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి సమావేశంలో మాట్లాడారు. ఏడాది పాలనలో కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి అడ్డంకులు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, సింగిల్‌విండో డైరెక్టర్ మల్యాల రాజవీర్, ఏఎంసీ డైరెక్టర్లు రాజనర్సు, ప్రభాకర్, అజాం, నాయకులు నాంపల్లి, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు ప్రజాసమస్యలపై పోరాటం చేయాలి

తంగళ్లపల్లి: ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేయాల్సింది పోయి అక్రమ అరెస్టులంటూ మాట్లాడటం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణీలో బీఆర్ఎస్ నాయకులు చేతివాటం చూపారని రూ.లక్షల్లో డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మరోసారి కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్, లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్, మునిగెల రాజు, బైరినేని రాము, అరెపల్లి బాలు, ఎగుర్ల ప్రశాంత్, ఎండీ.హమీద్, మిరాల శ్రీనివాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విలువల్లేని రాజకీయాలు చేయకుండ్రి

సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్ నేతలు విలువల్లేని రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ హితవు పలికారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలా ఉన్నారు, ఇప్పుడు బెంజ్‌కార్లలో తిరిగే స్థాయికి ఎలా చేరుకున్నారో.. సమాధానాలు చెప్పండన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు కత్తెర దేవదాస్, యెల్లె లక్ష్మీనారాయణ, వంతడుపుల రాము, ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన, గోనె శరణ్య, పిట్టల శ్రీకాంత్, పిట్టల దేవరాజు, మంగ ప్రశాంత్, గడ్డం కిరణ్, అన్నల్‌దాస్ భాను, భూక్య గజన్‌లాల్, నేరెళ్ల శ్రీకాంత్, నీలి రవి, ఆడెపు జగన్ పాల్గొన్నారు.

పరిశుభ్రత కూడా ధర్మంలో భాగమే

వేములవాడ: పరిశుభ్రత కూడా ధర్మంలో భాగమేనని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహమూర్తి పేర్కొన్నారు. రాజన్నను శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో అపరిశుభ్రత, ప్లాస్టిక్ కవర్లుచూసి చలించిపోయారు. పవిత్రంగా ఉండాల్సిన ఆలయ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా కనిపించడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆలయమైన శ్రీరాజరాజేశ్వరస్వామి గుడిలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని కోరారు. కిశోర్‌రావు, శ్రీపతిరాజు ఉన్నారు.

వర్గీకరణను అడ్డుకుంటే ఊరుకోం

ఎల్లారెడ్డిపేట: ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మంత్రి పదవి కోసం మాలలను రెచ్చగొడుతూ, మాదిగల మీద విషం చిమ్ముతున్నారని, వర్గీకరణను అడ్డుకుంటే ఊరుకోబోమని ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ముప్పై ఏళ్లుగా చేస్తున్న పోరాట ఫలితంతోనే సుప్రీంకోర్టు తీర్పు అని.. దీని ద్వారా మాదిగలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. మందకృష్ణమాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమన్నారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. నాయకులు కట్కూరు సురేష్, భగవంతుడు, వడ్లు రాజం, మల్యాల ప్రహ్లాద్, మల్లారం చంద్రయ్య, అందె బాబు, బాలరాజు, శంకర్, మల్లేశ్ పాల్గొన్నారు.

వ్యవసాయబావిలో ట్రాక్టర్ బోల్తా

ఇల్లంతకుంట(మానకొండూర్): ఇల్లంతకుంట మండలం రేపాకలో గురువారం వ్యవసాయ బావిలో ట్రాక్టర్ ఇంజిన్ బోల్తాపడింది. గొర్లస్వామికి చెందిన ట్రాక్టర్ తాళ్లపల్లి సుభాష్ విగ్రహం దగ్గర వ్యవసాయ పొలం దున్నిన అనంతరం డ్రైవర్ రోడ్డు పైకి వచ్చి రివర్స్ తీసే ప్రయత్నంలో రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో ట్రాక్టర్ ఇంజన్ బోల్తాపడగా డ్రైవర్ చాకచక్యంతో పక్కకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. శుక్రవారం రోజున వ్యవసాయ బావిలో ఉన్న నీటిని తొలగించిన అనంతరం బావిలోపడ్డ ట్రాక్టర్ ను క్రేన్ల సహాయంతో బయటకు తీశారు.

కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం

సిరిసిల్లటౌన్: సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లాశాఖ నూతన అధ్యక్షుడిగా రెడ్డి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఈ ఎన్నిక జరగగా ప్రధాన కార్యదర్శిగా కె.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మీనారాయణ, జి. రాజలింగం, కార్యదర్శి షీలా కుమార్, కోశాధికారిగా ఎం. శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ జి. ఆనంద్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బాలురఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతీలాల్ వ్యవహరించారు.

ఆటోల బంద్‌కు సహకరించాలి



ఎల్లారెడ్డిపేట: తెలంగాణ ఆటో యూనియన్ పిలుపుమేరకు శనివారం నిర్వహించ తలపెట్టిన ఆటోల బంద్‌కు ప్రజలు సహకరించాలని ఆటో యూనియన్ నాయకులు కోరారు. మండలకేంద్రంలో శుక్రవారం బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, ఉచిత బస్సు మూలంగా ఉపాధి కరువైందన్నారు. నాయకులు లక్ష్మణ్, బాబు, నర్సింలు, హైమద్, తదితరులున్నారు.

మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

వేములవాడ: వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వికాస్‌రావు శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. బీజేపీ నాయకులు మల్లికార్జున్, అల్లాడి రమేశ్, బ్రాహ్మణ సంఘం నాయకులు మధు రాధాకిషన్, గర్శకుర్తి వెంకన్న, వెంకన్న, దేవేందర్, మధు రఘునందన్, ప్రతాప సుధాకర్, మునుగోటి రాజన్న, ఈశ్వర గారి సుధాకర్, మహేశ్, కేశన్నగారి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న చెన్నమనేని వికాస్‌రావు

వేములవాడరూరల్: క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డా.చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం సందర్శించారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి పరమేశ్, అల్లాడి రమేశ్, రేగుల మల్లికార్జున్, రాజుకుమార్, కృష్ణస్వామి, గోపు ప్రవీణ్, మంద రాజేందర్, తోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు. .

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రభాకర్

కోనరావుపేట: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో మండలానికి చెందిన బండి ప్రభాకర్ విజయం సాధించారు. ఆన్‌లైన్ ఓటింగ్‌లో ప్రభాకర్‌కు 1190 ఓట్లు, నాగండ్ల భూమేశ్‌కు 810 ఓట్లు వచ్చాయి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభాకర్‌ను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, నాయకులు అభినందించారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన పొత్తూరి శివగౌడ్‌ను ఎల్లారెడ్డిపేట పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యక్షుడిగా బానోత్ రాజు నాయక్ ఎన్నికయ్యారు. ఇద్దరిని సన్మానించారు. ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్, గౌస్, గిరిధర్‌రెడ్డి, లింగంగౌడ్, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం

ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు ముందుకొచ్చారు. మండలంలోని 9 జెడ్పీ ఉన్నత పాఠశాలలతోపాటు ఒక మోడల్‌స్కూల్‌లో చదివే 350 మంది పది విద్యార్థులకు నిత్యం సాయంత్రం అల్పాహారం అందిస్తామని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాధాకిషన్‌రావు తెలిపారు



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో రోడ్లపైనే వారసంత నిర్వహించడం ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది. ఏళ్ల తరబడి వారసంతను రోడ్డుపై ఏర్పాటు చేస్తుండడంతో అటు వ్యాపారులు, ఇటు సంతకు వచ్చేవారు పలుసార్లు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారు. సంతల నిర్వహణ కోసం ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేస్తామన్న చెబుతున్న నాయకుల హామీలు అమలు చేయడం లేదు. ఇరుకైన రోడ్లవెంట వారసంత నిర్వహించడంతో ఆ రోజంతా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఫలితంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకాధికారులు స్పందించి సంతలకు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట సెల్‌నంబర్: 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



వేములవాడ: టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్, తదితరులు



ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో శుక్రవారం పోలీసులు బీఆర్ఎస్ నేతలను హౌజ్ అరెస్టు చేశారు. బీఆర్ఎస్ సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణితో పాటు పలువురిని వారి నివాసాల వద్ద అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బీఆర్ఎస్ నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్తుండగా ముందస్తుగా పోలీసులు నాయకులను నిర్బంధించారు.

వేములవాడ: అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ ఆమె మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అక్రమ ఆరెస్టుల నేపథ్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై చేపట్టిన మహాధర్నాకు వెళ్తున్న తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, మాజీ ప్రజాప్రతినిధులు హన్మండ్లు, కట్కం మల్లేశం, శ్రీకాంత్, రాజు, రవీందర్‌లు ఉన్నారు.

చందుర్తి : మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, చందుర్తి సింగిల్ విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, లింగంపేట ఎంపీటీసీ సభ్యులు పెగ్గర్ల రమేశ్‌రావును అదుపులోకి తీసుకుని సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, శీలం స్వామి, జహంగీర్, దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నారు.



సిరిసిల్ల టౌన్ : తెలంగాణ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆగయ్య, తదితరరులు



కోనరావుపేట: కొలనూర్‌లో నివాళి అర్పించిన నాయకులు

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సిరిసిల్లలో జరిగిన వేర్వేరు కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు. చందుర్తి మండలం మూడపల్లిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. దళిత సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

● **కమిటీ ఎన్నిక**

వేములవాడరూరల్: ఎమ్మార్పీఎస్ వేములవాడ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ యెలగందుల భిక్షపతి తెలిపారు. అధ్యక్షుడిగా జింక శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా కొమ్ము శంకర్, ఉపాధ్యక్షులుగా పడిగెల బాబు, కట్కూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా దోమకొండ మహేందర్, కార్యదర్శులుగా జింక శేఖర్, నేదూరి జనార్ధన్, సంయుక్త కార్యదర్శులుగా పూదూరి ప్రేమ్, గుడిసె ప్రవీణ్, పూదూరి రాజు, ప్రచార కార్యదర్శులుగా కొమ్ము రవి, కొలపూరి రాజమల్లు, కార్యవర్గ సభ్యులుగా ఎర్రెల్లి భాస్కర్, ల్యాగల ప్రసాద్ ఎన్నికయ్యారు.

● **అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడిగా సంజీవ్**

ఇల్లంతకుంట : మండల (మాల మహానాడు) అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడిగా మామిడి సంజీవ్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో బస్టాండు ఆవరణలో అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా దామెర ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు.

● **ఉపాధ్యాయుల నిరసన**

ముస్తాబాద్: జీవో 317తో ఎంతో నష్టపోతున్నామని ముస్తాబాద్‌లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో శుక్రవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ముస్తాబాద్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థానికత, సీనియార్టీలను దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా ఉపాధ్యాయులను బదిలీ చేశారన్నారు.

● **అంబేడ్కర్ సంఘం సమావేశం**

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లిలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దళిత నాయకులు మాట్లాడుతూ అందరూ ఐక్యతతో ముందుకుసాగాలని, దళితులపై ఎవరైనా దాడులకు దిగినా, వ్యక్తిగత విమర్శలు చేసినా చూస్తూ ఊరుకోమన్నారు.